LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM

Visit Internet Edition @ www.nellore.com

# జమీన్‌రైతు

కాఫీపొడి రేటు
ఆకాశం నుండి భూమికి
కిలోకి రూ.20/- తగ్గింపు
అన్ని రకాల మా కాఫీపొడిపై
నిర్మల కాఫీ వర్క్స్ ట్రంకురోడ్డు, నెల్లూరు

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు | సంపుటి : 70 | సంచిక : 42 | 8.10.1999 శుక్రవారం | 16 పేజీలు | విడిప్రతి రూ.2.00లు | జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి

### ఎన్ని జన్మలెత్తినా రామోజీరావు ఋణం తీరదు!

# రెపరెప లాడిన చంద్రపతాక!

ఆంధ్రదేశంలో తెలుగుదేశం మరొక సారి విజయపతాక ఎగురవేసింది. అందరి అంచనాలు, అనుమానాలు, ఆశలు, వూహాలు, వూగిసలాటలను పటాపంచలు చేస్తూ తిరిగి అధికారం కైవశం చేసుకున్నది. యావత్ ప్రపంచం సంభ్రమాశ్చర్యాలతో నివ్వెరపోయి చూస్తుండగా రేపు సోమవారం నారా చంద్రబాబునాయుడు పునఃప్రమాణ స్వీకారం చేయబోతున్నారు.

చరిత్రాత్మకమైనది ఈ పరిణామం. గత నలవయ్యేళ్లుగా ఇటు రాష్ట్రంలో అటు దేశంలో కూడా ప్రభుత్వం నడిపే పార్టీ ఏదీ ఎన్నికలలో గెలవక పోవడం సాంప్రదాయంగా మారింది. ఇందిర, రాజీవ్ గాంధీ, ఎన్.టి.రామారావు వంటి సమ్మోహనా శక్తి కల్గిన నేతలు సైతం ఈ ఆనవాయితీని తప్పించు కోలేకపోయారు. ప్రభుత్వాల పనితీరు పట్ల తమ అసంతృప్తిని వెళ్లగక్కడానికి ప్రజలు ఓటు ఆయుధాన్ని ప్రయోగించడం ఇప్పటికి ఎన్నిసార్లో జరిగింది. ఈసారి ఆంధ్రదేశంలోనూ అది పునరావృతం అవుతుందని అందరూ భావించారు.

వీటన్నిటిని మించి ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచి గద్దెనెక్కాడన్న విమర్శ. ప్రభుత్వ నిర్వహణలో ప్రజలకు కోపం తెప్పించే నిర్ణయాలు చాలా తీసుకున్నారు. మద్యపాన నిషేధం రద్దు, విద్యుత్ ఛార్జీల పెంపు, సబ్సిడీ బియ్యంలో కోత వంటివి జనాన్ని విపరీతంగా ప్రభావితం చేశాయి. కానీ ఎన్నికలలో అవేవీ పనిచేయలేదు. ఆ తప్పులను క్షమించేశారు జనం. ముఖ్యమంత్రిగా రాష్ట్రం అభివృద్ధి కోసం తను శ్రమ పడుతున్నట్లు ఆయన చేసుకొన్న



చేస్తూ; యావత్ దేశాన్ని దిగ్భ్రమపరుస్తూ అధికారం పట్ల ఆశలు పెంచుకున్న కాంగ్రెస్ పార్టీని దిమ్మ తిరిగే దెబ్బ తీస్తూ - రేపు సోమవారం ఉదయం ముఖ్యమంత్రిగా రెండవసారి ప్రమాణ స్వీకారం చేయబో తున్నారు చంద్రబాబు. రానున్న ఐదేళ్లపాటు ఈ రాష్ట్రాన్ని తను సముచితమని భావించే విధానాలతో పరిపాలించడానికి చంద్ర

కొరవ 15వ పేజీలో



## కాషాయంతో చెలిమే పసుపుకు కలిమి!

అందులోనూ చంద్రబాబుది ప్రత్యేక పరిస్థితి. ముఖ్యమంత్రి అయ్యేనాటికి ఎన్టీఆర్ అల్లుడుగా తప్ప ఆయనకు స్వంత నాయకత్వ గుర్తింపు లేదు. ఎప్పుడూ జనంతో కలిసి తిరిగినవారు కాదు. ప్రజలను ఆకట్టుకోగల్గిన ఛరిష్మా లేదు; మంచి వాగ్ధాటి కూడా లేదు. ప్రచారం ఒక్కటే ఓటర్ల నిర్ణయాన్ని ప్రభావితం చేసింది. యాంటి ఎస్టాబ్లిష్‌మెంట్, యాంటి ఇన్‌కంబెన్సీ ఫ్యాక్టర్, నెగటివ్ ఓటు వంటి ఎన్నికల విశ్లేషణా పదజాలం ఏదీ చంద్రబాబును తాకలేక పోయాయి. రాష్ట్ర చరిత్రలో ఒక నూతన పుటను ఆవిష్కరింప

# వామపక్షాలతో జత కట్టివుంటే కాంగ్రెస్‌కే దక్కి వుండేది అధికారం!

తమపార్టీ అధికారంలోకి వచ్చేసిందన్న ఆత్మవిశ్వాసంతో ముఖ్యమంత్రి పదవికి కీచులాట కూడా జరుపుకున్న కాంగ్రెస్‌నేతలు - ఎన్నికల ఫలితాలు చూసి చిత్తరపోయారు; దిమ్మతిరిగి, సొమ్మసిల్లి పడిపోయారు. ఏ కాంగ్రెస్‌వారి కూడా వూహించలేని ఫలితాన్ని. ఒకవేళ తామాశించినట్లు పూర్తి మెజారిటీ రాకపోయినా - తెలుగుదేశం, కాంగ్రెస్‌లకు చెరిసమంగా కాని, కొద్ది వ్యత్యాసంతోకాని సీట్లు వస్తాయని అంచనాకట్టారు వీరు. ఫలితం అందుకు భిన్నం కావడంతో, ఆ నిజం జీర్ణించుకోవడం వారి తరం కావడం లేదు. ఒక్క కాంగ్రెస్‌నేతలోనూ జీవకళ కన్పించడంలేదు. గెల్చిన ఎమ్మెల్యేలు సైతం విజయోత్సవాలు చేసుకోవడం లేదు. దిగులుగా, దిగాలుగా పడివున్నారు.

కాంగ్రెస్‌కు ఓటమి అనుభవం కొత్త కాదు. 1982, 1985, 1994మూడు ఎన్నికలలోనూ ఇంత కంటే దారుణ పరాజయం చవిచూశారు. కాని ఆ మూడుసార్లూ ఎన్నికలకు ముందే వాతావరణం అర్థమై వుండింది. ఓటమికి మానసికంగా సంసిద్ధులై వుండినారు అభ్యర్థులందరూ. ఈసారి పరిస్థితి అందుకు పూర్తి విరుద్ధం. రెండవ దశ ఎన్నికలు



ముగిసిన నాటినుంచి రాష్ట్రమంతటా విస్తృత ప్రచారం జరిగింది - కాంగ్రెస్ గెల్చిపోయిందని! పత్రికలూ అదే సూచనలు కన్పరుస్తూ వార్తలు వ్రాశాయి. ఐఎఎస్, ఐపిఎస్ అధికారులూ వింత ధోరణితో ప్రవర్తించారు. ఉచిత విద్యుత్ హామీ సూపర్ క్లిక్ అయ్యిందని, తెలంగాణా అంతటా కాంగ్రెస్ ప్రభంజనం వీచిందని కథలు కథలుగా ప్రచారం జరిగింది. తినగ తినగ వేము తియ్యనైనట్లు, వినగ వినగ తాము గెల్చిపోయామన్న నమ్మకం బలపడి పోయింది అభ్యర్థులలో! ఆశలు పెంచుకున్నారు; గాలిమేడలు కట్టుకున్నారు. దాని ఫలితమే - ఈనాటి ఆశాభంగం. అశనిపాతం వంటి భావన.

అప్పటికీ పిసిసి అధ్యక్షుడు డాక్టర్ వైయస్. రాజశేఖరరెడ్డి పడిన శ్రమ అంతింత కాదు. తెలుగుదేశాన్ని ఒక పార్టీగా నిలబెట్టడానికి చంద్రబాబు నాలుగున్నరేళ్లలో పడిన కష్టం రాజశేఖరరెడ్డి నాలుగున్నర నెలల్లో అనుభవించాడన్నది నిజం. కాంగ్రెస్‌పార్టీలోని నవా లక్ష వర్గాలను, పదుల సంఖ్యలో వున్న రాష్ట్రనేతలను సమన్వయం చేసి; వారి అలకలను సంతృప్తి పరచి;

కొరవ 6-వవ పేజీలో

# జోస్యం ఫలించింది!

ఎన్నికల ఫలితాలపై జమీన్‌రైతు జోస్యం నూటికి నూరుపాళ్లు నిజమైంది. ప్రజలలో తెలుగుదేశం పట్ల మోజు తీరలేదని; ఓటరు మొగ్గు చంద్రబాబు వైపే వున్నదని - మొదటి దశ పోలింగుకు వారం రోజుల ముందుగా - 29-8-99తేది సంచికలో పతాక శీర్షికగా ప్రకటించాము. ఆ వార్తాంశంలోని ఒక భాగం ఇదీ-

"ప్రజలలో ఎక్కడా తెలుగుదేశం ప్రభుత్వం పట్లగాని, చంద్రబాబు పరిపాలన పట్లగాని అసంతృప్తి, ఆగ్రహం కన్పించడం



జమీన్‌రైతు

2 బెడ్‌రూమ్ ఫ్లాట్స్ 3.5 లక్షలు

# తెలుగుమోజు తీరలేదా?

29.8.1999 తేది సంచికలో తెలుగుదేశం ప్రభంజనాన్ని సూచిస్తూ ప్రచురించిన పతాక శీర్షిక.

కొరవ 6-వవ పేజీలో

# జీవితకాలం రుణపడి ఉంటా!



ఆంధ్రుల అభిమాన నేత, ప్రజాహృదయ విజేత, మన ప్రియతమ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారి ఆశీస్సులు, అండదండలతో మీ ముందుకొచ్చిన నన్ను అఖండ మెజారిటీతో గెలిపించిన వారందరికీ కృతజ్ఞతాభివందనాలు. అభివృద్ధి పథకాల అమలులో, ప్రజాసేవా కార్యక్రమాలలో నా శక్తివంచన లేకుండా శ్రమిస్తానని ప్రమాణం చేస్తున్నాను.

**అవకాశవాద, అవినీతికర రాజకీయాలను కావలి గడప తొక్కనీయనని హామీ ఇస్తున్నాను. మీరు ప్రసాదించిన శాసన సభ్యత్వాన్ని మీ సేవకే అంకితం చేస్తానని, ఈ అపూర్వమైన అవకాశాన్ని కల్పించిన**

**కావలి ప్రజలందరికీ జీవితాంతం రుణపడి ఉంటానని మనవి చేస్తున్నాను.**

నమస్కారాలతో...

**వంటేరు వేణుగోపాలరెడ్డి**

# జిల్లా కాంగ్రెస్ రూపు మారిపోనుంది:దేశంలో మాత్రం స్టేటస్‌కో!

నెల్లూరు జిల్లాకు సంబంధించి అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు తెలుగుదేశం, కాంగ్రెస్ పార్టీలు రెండింటికీ అర్ధ సంతృప్తి కల్గించాయి. తెలుగుదేశం పార్టీ 3 అసెంబ్లీ స్థానాలు నష్టపోయి - మూడు పార్లమెంట్ సీట్లతో లోటు పూడ్చుకుంటే; కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సభ్యుల నష్టం ఎమ్మెల్యేలతో పూరించుకున్నది. చిత్రమైన పరిస్థితి ఇది.

జిల్లాలోని 11 అసెంబ్లీ స్థానాలను రెండు పార్టీలూ పంచుకొంటాయని పోలింగ్ సమయంలోనే అంచనా వేశారందరూ! అందువల్ల ఎన్నికల ఫలితాలు ఎవరికీ ఆశ్చర్యం కల్గించలేదు. కాని వరుసబెట్టి మూడు పార్లమెంట్ స్థానాలలోనూ కాంగ్రెస్ అభ్యర్థులు ఓటమి పాలుకావడం మాత్రం రాజకీయవాదులనే కాక సాధారణ ప్రజానీకాన్ని సైతం సంభ్రమాశ్చర్యాలలో ముంచెత్తింది. ఓడిన అభ్యర్థులే కాదు - గెల్చిన తెలుగుదేశం, బిజెపి పార్టీలు సైతం ఇది నిజమా అని సందేహంలో పడిపోతున్నారంటే - ఈ ఫలితం ఎంత విస్మయకరంగా వచ్చిందో ఊహించుకోవచ్చు.

స్థూలంగా చూస్తే ఈ ఎన్నికల వల్ల జిల్లా తెలుగుదేశం పార్టీలో పెద్దగా మార్పులకు ఆస్కారం లేదు; కాని కాంగ్రెస్ పార్టీ మాత్రం తన స్వరూపం మార్చుకోబో తున్నది. తెలుగుదేశంలో ప్రబలమైన వర్గ నేతలుగా పరిగణింపబడే మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి లిద్దరూ గెలుపొందడంతో పాత కథలు యధాతథంగా పునరావృతం కానున్నాయి. టిక్కెట్లు రాని టి.రమేష్‌రెడ్డి, వెంకటగిరి రాజాలు; టిక్కెట్ తెచ్చుకొని ఓటమిపాలైన కొమ్మి లక్ష్మయ్యనాయుడు, ఎల్లసిరి శ్రీనివాసులురెడ్డి - జిల్లా తెలుగుదేశం ముఠాలలో సభ్యులే తప్ప నేతలు కాదు. అందువల్ల వారి నిష్క్రమణ పార్టీ వ్యవహారాలపై ప్రభావం చూపదు. కొత్తగా రంగంలోకి వచ్చిన ఆదాల ప్రభాకరరెడ్డి, వంటేరు వేణుగోపాలరెడ్డి లిద్దరికీ జిల్లా రాజకీయాలలో తలదూర్చే తత్వం లేదు. మంత్రిత్వంలో చంద్రబాబు ఏదైనా మార్పులు చేస్తే చెప్పలేముకాని. ఇప్పటికిప్పుడు పరిస్థితి మాత్రం ఎట్లున్నది అట్నే వుంటుందనడం సముచితం.

**1978 తరం కాంగ్రెస్ నేతలు కనుమరుగు; ఆనాటి ఆదర్శం సైతం తెరమరుగు.**

కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఇందుకు పూర్తి విరుద్ధం. జిల్లా పార్టీలో కీలకమైన తలలు చాలా వరకు నేలవాలిపోయాయి. 1978 ఎన్నికల సమయంలో నేదురుమల్లి జనార్ధన రెడ్డి నిర్మించిన జిల్లా కాంగ్రెస్ యంత్రాంగం ఈ ఇరవయ్యేళ్ల పాటు సజీవంగావుండింది. మధ్య మధ్యలో స్వల్ప మార్పులు సంభవించినా నియోజక వర్గ స్థాయిలో ఆ తరం నేతలే ఇంతకాలం పార్టీని నడిపించారు. ఆనాటి కాంగ్రెస్ వాదులందరినీ సమూలంగా తుడిచి పెట్టేశాయి ఈ ఎన్నికలు. అప్పటి వారు ఒక్కరూ మిగలలేదు. కలికి యానాది రెడ్డి, పసల పెంచలయ్య, సివి శేషారెడ్డి, డాక్టర్ బి. సుందరరామిరెడ్డి, కెవి. సుబ్బారెడ్డి, పట్రా ప్రకాశరావు, మాదాల జానకిరాం, వారు వీరని లెక్క అవసరం లేదు; అందరూ తెరమరుగై పోయారు. జనార్ధనరెడ్డి గారి సైన్యం అది; సైన్యమంతా గతించిన తర్వాత యుద్ధ రంగంలో ఒంటరిగా నిలబడిన మహారాజు వలె వుంది సన్నివేశం. కొత్త ఎమ్మెల్యేలు నలుగురూ నూతనతరం ప్రతినిధులు. అందులోనూ రాజ్యలక్ష్మమ్మ, బొల్లినేని కృష్ణయ్యలు మరీ ఆరంగ్రేటం ర్యాంకు లీడర్లు. ప్రతి పక్షంలో పార్టీ బాధ్యత నిర్వహించే పోరాటపటిమ, అనుభవం, వారికి లేవు. ఇక మిగిలింది ఆనం సోదరులు మాత్రమే. వారికి రాజకీయానుభవం అపారంగా వున్నా, జిల్లా పార్టీ భారం మోసే శక్తి, జిల్లా వ్యాప్త సంబంధాలు లేవు. ఇంతకాలం పరిమిత పరిధిలో రాజకీయం చేయడం తప్ప, అదనపు చొరవ ఎప్పుడూ చూపలేదు. కలికి యానాదిరెడ్డి, సివి శేషారెడ్డి, పసల పెంచలయ్య వంటి వారు గతంలో వలె ఓడినా, గెల్చినా నియోజక వర్గాన్ని కనిపెట్టుకొని వుండే స్థితిలో లేరు. ఐదేళ్ల పాటు పోరాటం జరిపే ఉత్సాహం, ఎదురు చూచే ఓర్పు వారిలో వుంటాయని భావించలేము. ఈ పరిణామాలతో జిల్లాలో కాంగ్రెస్ పార్టీ చాలా సంక్షుభితం కానున్నది.


కొరవ 6-D పేజీలో

## నెల్లూరు లోక్‌సభ ఓట్ల వివరం

పోలైన ఓట్లు: 7,85,977   చెల్లినవి: 7,69,832   చెల్లనివి: 16,145

| అసెంబ్లీ నియోజకవర్గం | డాక్టర్ రాజేశ్వరమ్మ | పనబాక లక్ష్మి | టిపి. భానురాజా | స్వతంత్రులు | మెజారిటీ |
|---|---|---|---|---|---|
| అల్లూరు | 51,182 | 45,732 | 3,473 | 798 | 5,450 (తెదే) |
| కోవూరు | 57,749 | 33,312 | 6,215 | 1,133 | 24,437 (తెదే) |
| ఆత్మకూరు | 54,942 | 53,709 | 1,498 | 1,724 | 1,233 (తెదే) |
| రాపూరు | 51,686 | 59,540 | 6,355 | 2,361 | 7,854 (కాం) |
| నెల్లూరు | 49,313 | 53,966 | 7,459 | 4,425 | 4,653 (కాం) |
| సర్వేపల్లి | 61,550 | 45,782 | 4,088 | 2,128 | 15,768 (తెదే) |
| గూడూరు | 54,196 | 47,757 | 1,751 | 4,525 | 6,439 (తెదే) |
| పోస్టల్‌బ్యాలెట్లు | 548 | 915 | 17 | 3 | 367 (కాం) |
| | 3,81,166 | 3,40,713 | 30,856 | 17,097 | |

డాక్టర్ రాజేశ్వరమ్మ మెజారిటీ : 40,453


OPENING ON 20-10-99


KJ KRISHNA JEWELLERY

CHINNA BAZAAR, NELLORE - 524 001.
Ph. : 327531, 324680.

JMM ADS, NLR.

Ph.: 330453

# ఆదాలకు జన నీరాజనం!
# అల్లూరు ఓటర్లకిదే అభివందనం!!



ఆదాలకు విజయం -
పేదలకు ఘనవిజయం.
అల్లూరు అభివృద్ధికి ఇక నవోదయం
నీతివంతమైన రాజకీయాలకు ఉషోదయం.

అందుకే!


అల్లూరు నియోజకవర్గ ప్రజలందరికీ
పేరు, పేరునా వందనం!
వారి విజ్ఞతకు అభివందనం!!

ఆదాల నాయకత్వంలో -
అల్లూరు ప్రాంతం అభివృద్ధి
పథకాలకు నిలయమై
ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశల దీపమై
నిత్య నూతన కాంతులతో దేదీప్యమానంగా
వెలుగొందాలని ఆకాంక్షిస్తూ -
'ఆదాల' వంటి ప్రజాసేవకుడిని 'నేత'గా ఎన్నుకున్న
అల్లూరు ఓటర్ల పరిణతికి మరోమారు
కృతజ్ఞతా ప్రణామాలు అర్పిస్తున్నాను.

## ఆదాలకు స్నేహపూర్వక శుభాకాంక్షలు

**కె. చంద్రమోహనరెడ్డి** ... హైదరాబాదు

# రాజకీయ జీవిత ప్రదాతలకు కృతజ్ఞతాంజలి!



అల్లూరు నియోజవర్గ అసెంబ్లీ ఎన్నికలలో నన్ను గెలిపించి - రాజకీయ జీవితాన్ని ప్రసాదించి - మీ సేవకు - మన ప్రాంత అభివృద్ధికి నాకు అవకాశం కల్పించిన ప్రజలందరికీ వినమ్రుడనై కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.

ఎన్నికల ప్రచారంలో నాకు అండగా నిలిచి - సహాయ, సహకారాలు అందించిన - తెలుగుదేశం, బిజెపి పార్టీల నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, ఇతరులకు నా హృదయ పూర్వక నమస్కారాలు.

పల్లె, పల్లెలో నన్ను ఆదరించి, అభిమానించి, విజయుడవు కమ్మని ఆశీర్వదించిన మహిళలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు సమర్పించుకుంటున్నాను.

రాజకీయాలకు, రాగద్వేషాలకు అతీతంగా, నిస్వార్థంగా, మన ప్రాంత అభివృద్ధికి, ప్రజాసమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధిగా కృషి చేస్తానని ప్రజలందరికీ ప్రమాణం చేస్తున్నాను.

తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలకు, ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబునాయుడు గారి ఆశయాలకు, నా ఆశలకు అనుగుణంగా అల్లూరు నియోజకవర్గాన్ని తీర్చిదిద్దే కృషిలో ప్రతిఒక్కరూ నాతో సహకరించాలని వేడుకుంటున్నాను.

**ప్రజాసమస్యలతో సమరమే ఇక నా జీవిత ధ్యేయం - అల్లూరు అభివృద్ధికి పోరాటమే నా ఏకైక లక్ష్యం!**

# లక్షకు ఒక ఓటు కూడా అదనంగా రాలేదు కోవూరులో!

కోవూరులో ఫలితం ఎట్లా వస్తుందని వూహించామో - అట్నే వచ్చింది. కాంగ్రెస్ అభ్యర్థి జెకెరెడ్డి కోవూరును పోటీకి ఎన్నుకొని తప్పుచేశాడని మొదటి నుంచి మా అభిప్రాయం; చివరకు అదే నిజమైంది. తెలుగుదేశం అభ్యర్థి నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి ముచ్చటగా మూడవసారి ఇక్కడి నుంచి గెల్చి హ్యాట్రిక్ సాధించారు. మెజారిటిలోనూ జిల్లా ఫస్ట్‌గా వచ్చారు. తెలుగుదేశం నుంచి సిపిఎం విడిపోయినా ప్రసన్నకు మాత్రం ఓట్లలోపం రాలేదు. సిపిఎం పార్టీకి దాదాపు 14వేల ఓట్లు వున్నాయని; అవి తగ్గిపోతాయని అందరూ అంచనా కట్టారు. కాని ఆయనకు 1994లో ఎన్నిఓట్లు (60,442) వచ్చాయో, ఈ ఎన్నికలోనూ అన్నే ఓట్లు (59981) వచ్చాయి. జెకెరెడ్డి అభ్యర్థి అయినందు వల్ల వ్యక్తిగత ధరిస్మాతో అదనపు ఓట్లు తెచ్చుకోగలుగుతాడని భావించారు. కాని అదీ జరగలేదు. 1998 పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి వచ్చినన్ని ఓట్లే - (31463) ఇప్పుడాయనకూ (31374)వచ్చాయి. అంటే కోవూరు ఓటరులో ఎన్నేళ్లు గడిచినా ఏ మాత్రం మార్పు రావడం లేదన్నమాట. అభ్యర్థుల ప్రతిష్ఠ, పలుకుబడి వంటివేవీ ఓటరును ప్రభావితం చేయలేక పోతున్నాయి. జెకె రెడ్డి ఈ ఎన్నికలో పడిన కష్టం 1989లో ఇండిపెండెంట్‌గా నిలబడినప్పుడు కూడా పడలేదు. డబ్బు సైతం మంచినీళ్లవలె వెచ్చించాడు. గ్రామ గ్రామంలో బంధుత్వాలు కలేశాడు. అలకపాన్పు ఎక్కిన దేవకుమార్‌రెడ్డి వంటి వారిని బుజ్జగించాడు. కాని పెట్టిన ఖర్చులో లక్ష రూపాయలకు

తొరవ 6బి పేజీలో

# బల్లికి ఏనుగెక్కిన సంబరం!

గూడూరులో గెలుపు పట్ల చాలా నమ్మకం వుండింది కాంగ్రెస్ వాదులకు. ఫలితాలు చూసిన తర్వాత బిత్తరపోయారు వారు. తెలుగుదేశం అభ్యర్థి బల్లి దుర్గాప్రసాద్ కష్టం లేకుండా సీటు గెల్చుకున్నాడు. ఇది గాలిలో వచ్చిన గెలుపే అయినప్పటికీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి గారికి గట్టి గుణపాఠం. తమ అండ లేకుండా గూడూరులో ఎవరూ గెలవలేరనే భ్రమ ఒకటి వుండిందాయనకు. ఈ ఎన్నికతో అది పటాపంచలై పోయింది. ఎన్‌సి మొరాయించినా తాను ఎమ్మెల్యే కావడం దుర్గాప్రసాద్‌కు ఏనుగెక్కినంత సంబరం కల్గించి వుండాలి.

గూడూరులో కాంగ్రెస్ పార్టీ పునర్నిర్మాణ బాధ్యత ఇక రాజ్యలక్ష్మమ్మ గారు స్వయంగా స్వీకరించడం అవసరం. నియోజక వర్గమంతటినీ సమన్వయం చేసే నాయకత్వం లేకనే గూడూరులో ఈ పరిస్థితి.

# ఎమ్పీలకు ఎంత గట్టి షాక్?

జిల్లాలోని మూడు పార్లమెంట్ స్థానాలూ కాంగ్రెస్ చేజారిపోవడం ఈ ఎన్నికలు సృష్టించిన విస్మయం. 1989 నుంచి జరిగిన నాలుగు ఎన్నికలలోనూ ఈ మూడు స్థానాలూ కాంగ్రెస్‌కే దక్కాయి. ఇప్పుడు ఒకేసారి మూడూ వెళ్లిపోయాయి. తెలుగుదేశం నాయకులు సైతం, చివరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా తమనింతటి అదృష్టం వరిస్తుందని కలగని వుండరు.

ఒంగోలులో మాగుంట శ్రీనివాసులు రెడ్డి గారి ఓటమి విచిత్రం; విశేషం. ఆ నియోజక వర్గంలో 1991 నుంచి ఎన్నికలతో ప్రమేయం లేకుండా ఏడాదికి కోటి రూపాయలకుపైన ఖర్చు పెడుతున్నారు వారు. వందలాది గ్రామాలకు ట్యాంకర్లతో నీళ్లు, 13 జూనియర్ కాలేజీలు, ఎవరు చేయిచాచినా ఉదారంగా విరాళాలు, వైద్య సహాయం వంటివి నిరంతరాయంగా నడుపుతున్నారు. పార్టీతో నిమిత్తం లేకుండా మాగుంట కుటుంబంపై వ్యక్తి ఆరాధన వుంది ఆ గ్రామాలలో. కాని ఈ ఎన్నికలలో అవేవీ పనిచేయలేదు. పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలు కల్సి జరగడంతో, లోక్‌సభ అభ్యర్థిత్వం ఓటర్ల దృష్టిని ఆకర్షించలేక పోయింది. వారి కుటుంబం కోలుకోలేని రాజకీయ షాక్ ఇది. వారు పోస్తే నీళ్లు త్రాగినంత మంది నిజాయితీగా ఓటు వేసి వుండినా ఈ పరిస్థితి ఏర్పడి వుండదు.

తెలుగుదేశం ఎమ్పీ కరణం బలరాం జాక్‌పాట్ కొట్టినట్లే లెక్క. టిక్కెట్ వద్దు మొర్రో అని మొరాయించాడాయన. ఓటమి భయంతోనే ఆ నిరాకరణ. కాని విజయం వచ్చి వళ్లో వాలింది. బలరాం రాజకీయంగా చాలా ఘటికుడు. జనాన్ని ఆకట్టుకొనే విద్య చాలా బాగా తెలుసు. పై ఎన్నికల నాటికి ఒంగోలు నియోజక వర్గంలో బలీయమైన శక్తిగా ఎదుగుతాడు బలరాం.

నెల్లూరు పార్లమెంట్ స్థానంలో తెలుగుదేశం అభ్యర్థి డాక్టర్ ఉక్కాల రాజేశ్వరమ్మ విజయం ఆశ్చర్యకరం. టిక్కెట్ రావడం, ఎమ్పీగా గెలవడం - కలలోవలె జరిగిపోయిందామెకు. ఆమె తండ్రి దొడ్డవరపు కామాక్షయ్య ఎమ్పీ అయినప్పుడూ అంతే.

## మూడు పార్లమెంట్ స్థానాలూ తమ పరమౌతాయని ముఖ్యమంత్రీ కలగని వుండడు!

ఇంట్లో నుంచి పనుందని కార్కెక్కించుకొని వచ్చి, ఎమ్పీని చేసి, ఢిల్లీకి పంపారు ఆనం సంజీవరెడ్డిగారు. రాజకీయాలలో పదవులు వరించడం ఎంత విచిత్రంగా జరిగిపోతుందో చూడండి. రాజేశ్వరమ్మ గారికి చిల్లిగవ్వ ఖర్చు లేదు. చింతాకంత శ్రమ లేదు. ప్రచారం అసెంబ్లీ అభ్యర్థులు చేశారు; జనం ఓట్లు వేసేశారు. అదృష్టమంటే అదీ!

కామాక్షయ్య పెంపకంలోని మహాత్మ్యమేమిటోగాని ఆయన సంతాన మంతటికీ ఉన్నత సంస్కారం అబ్బింది. రాజేశ్వరమ్మ కూడా అందుకు ప్రతిరూపం. విద్యావంతురాలు. ఆ రెండింటితో తండ్రివలె తానూ ప్రజల మన్నన పొందగలదని ఆశిద్దాం!

కాంగ్రెస్ అభ్యర్థిని శ్రీమతి పనబాక లక్ష్మి గారిది చెప్పలేనంత దురదృష్టం. గతంలో రెండుసార్లు ఎమ్పీగా గెల్చినా - గట్టిగా రెండేళ్లకు పైబడి పదవి నిలువలేదామెకు. ఆ రెండు ఎన్నికలూ ఆమెను ఆర్థికంగా చాలా శ్రమపెట్టాయి. పదవిలో వుండింది స్వల్పకాలమైనా ప్రజలలో మంచి గుర్తింపు పొందారు. జనం అడగకుండానే చాలా పనులు చేసి పెట్టారు. ఆ కష్టం, ఆ గుర్తింపు ఇప్పుడు అక్కరకు రాలేదు - దురదృష్టవంతురాలు.

తిరుపతిలో డాక్టర్ చింతామోహన్ ఓటమి కూడా ఆశ్చర్యం గొల్పేదే. 1985 నుంచి ఏ ఎన్నికలోనూ ఓటమి ఎరుగని వాడాయన. అందులోనూ రాజకీయ గుర్తింపేలేని బిజెపి అభ్యర్థి వెంకటస్వామితో ఈ పరాజయం మరీ విచిత్రం.

### ఒంగోలు ఓట్లు

| | |
|---|---|
| కరణం బలరాం (తెదే) | 3,92,443 |
| మాగుంట శ్రీనివాసులురెడ్డి (కాం) | 3,70,040 |
| **మెజారిటీ:** | **22,403** |

నియోజకవర్గాల వారీ ఆధిక్యత

| | |
|---|---|
| ఒంగోలు | 1983 (కాం) |
| సంతనూతలపాడు | 7302 (తెదే) |
| కొండెపి | 10239 (తెదే) |
| కందుకూరు | 463 (తెదే) |
| కనిగిరి | 6266 (కాం) |
| కావలి | 9243 (తెదే) |
| ఉదయగిరి | 3405 (తెదే) |


మరింత ఎదగాలని మా అందరి ఆకాంక్ష!



జనం మేలు కాంక్షించే ఆర్ద్ర హృదయుడు,
పట్టిన పట్టు వదలని విక్రమార్కుడు,
తలపెట్టిన పని సాధించే దీక్షాపరుడు,
సిరులెన్ని వున్నా భేషజంలేని నిరాడంబరుడు

బొల్లినేని కృష్ణయ్య గారు


ఆత్మకూరు ఎమ్మెల్యేగా గెలవడం
మా కందరికీ ఎంతో సంతోషదాయకం.


జీవితోన్నతికి ఇది ప్రథమ సోపానం కావాలని,
జనంతో మరింతగా సంబంధం పెంచుకోవాలని,
మా ఆకాంక్ష, మా ఆశ, మా అభిలాష.

చెరుకూరు కృష్ణమనాయుడు
ఆత్మకూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు
వెల్లూరుపాళెం



# కృతజ్ఞతాభావంతో ప్రణమిల్లుతున్నాను - కృషిలో లోపం రానివ్వనని ప్రమాణం చేస్తున్నాను!





నేదురుమల్లి జనార్ధనరెడ్డి గారి సతీమణిగా నాపై అచంచల విశ్వాసంతో తమ ప్రతినిధిగా శాసనసభకు నన్ను పంపిన చైతన్యవంతులైన వెంకటగిరి ప్రజలకు శతకోటి వందనాలు. ఐదేళ్ళకొకసారి కన్పించే నాయకురాలిని కానని, ఐదేళ్ళూ మీతోపాటు వుండే సేవకురాలినని మరొకసారి సవినయంగా మనవి చేసుకుంటున్నాను. వెంకటగిరి నియోజకవర్గ అభివృద్ధికి జనార్ధనరెడ్డి గారి సహకారంతో నా శక్తివంచన లేకుండా కృషిచేస్తానని, నా విద్యుక్తధర్మ నిర్వహణలో వెంకటగిరి ప్రజ సదా గర్వపడేలా ప్రవర్తిస్తానని వినమ్రంగా విన్నవించుకుంటున్నాను.

ఈ ఎన్నికలలో అహర్నిశలు నా గెలుపుకై శ్రమించిన మహానుభావులు ఎందరో! వారందరికీ కృతజ్ఞతాభావంతో ప్రణమిల్లుతున్నాను.

నా గెలుపును తమ గెలుపుగా భావించి అహోరాత్రులు కష్టించిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఎందరెందరో! వారి ఋణం తీర్చుకోవడం నా ధర్మంగా భావిస్తున్నాను.

కాంగ్రెస్ పార్టీ ఆశయాలు, కాంగ్రెస్ నేతల ఆదర్శాలు, కాంగ్రెస్ కార్యకర్తల అభిలాషలు, కాంగ్రెస్ సానుభూతి పరుల అభిమతాలు నెరవేర్చడంలో నా శక్తివంచన లేకుండా కృషిచేస్తానని, నాకు ఓటు వేసిన ప్రతి ఒక్కరి మేలు కోరుతూ రానున్న ఐదేళ్లూ కష్టించి పనిచేస్తానని ప్రమాణం చేస్తున్నాను.

నమస్కారములతో,

**నేదురుమల్లి రాజ్యలక్ష్మమ్మ** వెంకటగిరి శాసనసభ్యురాలు

# నా విజయానికి కారకులైన వారందరికీ వినయపూర్వక వందనాలు!



నా విజయానికి సహకరించి
నన్ను అత్యధిక మెజారిటీతో
గెలిపించిన
ఆత్మకూరు నియోజకవర్గ
ఓటరు మహాశయులకు;
నా విజయం కోసం అహరహం
శ్రమించిన కార్యకర్తలకు;
ఎన్ని ఆటంకాలెదురైనా
చలించకుండా, ఎన్ని
బెదరింపులు, ఒత్తిడులు
వచ్చినా వెరపు లేకుండా
నాకు అండగా నిలబడి,
బొల్లినేని కుటుంబం పట్ల
అభిమానం ప్రదర్శించిన
సన్నిహితులు, సహచరులకు;
పార్టీ పట్ల విధేయతతో,
చిత్తశుద్ధితో తమ ప్రాణాలకు
తెగించి మరీ ఎన్నికల పోరాటం
సల్పిన కాంగ్రెస్ నాయకులకు;

**నా హృదయ పూర్వక కృతజ్ఞతలు.**

ఆత్మకూరు ప్రజల అభ్యున్నతికి నా శక్తివంచన లేకుండా శ్రమిస్తానని;
నిరుద్యోగం, నీటి పారుదల, మంచినీరు, పక్కా ఇళ్ల వంటి సమస్యల పరిష్కారానికి,
నేను చేసిన హామీలన్నీ నెరవేరుస్తానని సవినయంగా మనవి చేస్తున్నాను.

## బొల్లినేని కృష్ణయ్యనాయుడు


ఆత్మకూరు శాసనసభ్యుడు

# ప్రజాసేవలో పునీతం -
# ఇదే మా జీవిత లక్ష్యం!!


నెల్లూరు, రాపూరు నియోజక వర్గాలకు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులుగా ప్రజాశీర్వాదం కోరి, మీ ముందుకొచ్చిన మాపై అపారమైన ఆదరాభిమానాలు చూపి, చల్లని మనసుతో దీవించి, మాకు విజయం ప్రసాదించిన ఓటర్లందరికీ హృదయపూర్వక కృతజ్ఞతాభివందనాలు.

ఐదు దశాబ్దాల ఆనం కుటుంబ రాజకీయం ప్రజాసేవకే అంకితమైంది. పదవులతో పనిలేకుండా ప్రజల కష్టనష్టాలతో, వారి సమస్యలతో మమేకం కావడమే ఆనం కుటుంబ సిద్ధాంతం. అదే మా జీవితాశయం. ఈ సదాశయానికే మళ్లీ పునరంకితమై, ప్రజాసేవలోనే జీవించి, తరించాలన్నదే మా లక్ష్యం. మీరు ప్రసాదించిన ఈ అపూర్వ విజయ పరంపర, మాపై మరింత బాధ్యతను మోపింది. మీరు మాపై వుంచిన విశ్వాసాన్ని, నమ్మకాన్ని పదిలంగా కాపాడుకుంటామని ప్రమాణం చేస్తున్నాము.

**మా విజయం కోసం అహర్నిశలు శ్రమించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, శ్రేయోభిలాషులకు మరోమారు కృతజ్ఞతలు అర్పించుకుంటున్నాము.**



**ఆనం రామనారాయణరెడ్డి**
రాపూరు శాసన సభ్యుడు



**ఆనం వివేకానందరెడ్డి**
నెల్లూరు శాసన సభ్యుడు



# ఓటర్లకు వందనం...

ఆత్మకూరు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా
సంచలన విజయం సాధించిన

## బొల్లినేని కృష్ణయ్య గారికి

నా హృదయపూర్వక శుభాకాంక్షలు.

ఈ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయానికి తోడ్పడిన ఓటరు మహాశయులకు, సహకరించిన కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నాను.



ఈ విజయం మన నియోజకవర్గ అభివృద్ధికి
సోపానం కావాలని నా ఆకాంక్ష ...

డాక్టర్ బి. సుందరరామిరెడ్డి
మాజీ ఎమ్మెల్యే, ఆత్మకూరు

---

# కె.బి.ఆర్. కన్‌స్ట్రక్షన్స్ వారి
# గృహావసతి పథకం

నెల్లూరు టౌన్ మాగుంట లేఅవుట్ సమీపంలో ఇన్‌ఫాంట్ జీసస్ స్కూలు ఎదురుగా గల ప్లాట్ల యందు 10 అంకణాల డబుల్ బెడ్‌రూం ఇల్లు పూర్తి దీర్ఘకాలిక ఋణ సదుపాయముతో నిర్మించి ఇవ్వబడును.

**ప్లాటు ఖరీదు చెల్లించిన వెంటనే మీ స్వంత ఖర్చులతో ప్లాటు రిజిష్టరు చేసి మీ గృహాన్ని నిర్మించి ఇవ్వబడును.**

### సదుపాయములు

- 10 అంకణముల డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు పూర్తి దీర్ఘకాలిక ఋణసదుపాయముతో నిర్మించి ఇవ్వబడును.
- రూ.3,00,000ల వరకు ఋణసదుపాయము కల్పించబడును.
- వాస్తు ప్రకారం కట్టుబడి.
- ఇల్లు మీరే నిర్మించుకొనే పక్షంలో ఋణసదుపాయము కల్పించబడును.

ఆఫీస్ అడ్రస్
**కె.బి.ఆర్. కన్‌స్ట్రక్షన్స్**
16-3-514, బైపాస్‌రోడ్డు, రామమూర్తి నగర్, నెల్లూరు, ఫోన్ : 321995

స్థలం అడ్రస్
**కావేరి అవెన్యూ**
ఇన్‌ఫాంట్ జీసస్ స్కూల్ ఎదురు, గొలగమూడి రోడ్డు, కొండాయపాళెం, నెల్లూరు

Edited Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press Ph: 327354. Offset Printing at Zamin Ryot Press, Nellore